క్లుప్తంగా

శాగాపూర్‌కు బస్సు పునరుద్ధరణపై హర్షం



పాన్‌గల్: మండలంలోని శాగాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించడంపై బుధవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చిన ఆర్టీసీ బస్సుకు గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ బాలరాజు యాదవ్ మాట్లాడుతూ.. బస్సును పునరుద్ధరించినందుకు జూపల్లి కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, డిపో అధికారులకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద బాలరాజు, కొమ్ము నాగేంద్రం పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణస్వామి జయంతి



కొత్తకోట: హైదరాబాద్ నగర తొలిమేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను బుధవారం కొత్తకోట చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములుయాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 1956లో హైదరబాద్‌నగర్ తొలి మేయర్‌గా ఎన్నికై పాలన అందించారన్నారు. కార్యక్రమంలో గంగాధర్, నరసింహా, సురేష్, రామకృష్ణ, రాములు, వెంకటన్నగౌడ్, చాపల భాస్కర్, చంద్రాయుడు, కృష్ణయ్యగౌడ్, వికాస్, రాములు, శివ పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

ఖిల్లాఘనపురం: పీహెచ్‌సీలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో టీబీ, హెచ్‌ఐవీ, బీపీ, షుగర్ వారికి పరీక్షలు చేస్తామన్నారు.

ఆప్తమిత్రుడికి చేయూత



ఖిల్లాఘనపురం: మండలకేంద్రానికి చెందిన క్యామ భానుప్రకాష్ మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ ఆదర్శ యూత్ సభ్యులు వెంటనే స్పందించారు. మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు.

ఉపాధి పనులపై పర్యవేక్షణ ఉండాలి



వీపనగండ్ల: ఉపాధి పనులపై పర్యవేక్షణ జరిపినప్పుడే తప్పులు దొర్లకుండా ఉంటాయని డీఆర్‌డీఓ ఉమాదేవి అన్నారు. బుధవారం 15వ సామాజిక తనిఖీ నివేదికలపై ప్రజావేదికలో చేపట్టిన పనులపై తనిఖీ చేశారు. మండలంలో 2024–25లో 572 పనులతోపాటు 70 పంచాయతీరాజ్ పనులు చేపట్టి రూ. 4,64,95,00 ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, అంబుడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రికి ఆహ్వానం

వనపర్తి విద్యావిభాగం: ఈనెల 5న మిలాద్‌ఉన్ నబీ సందర్భంగా బుధవారం మాజీమంత్రి నిరంజన్‌రెడ్డిని ముస్లిం మతపెద్దలు, యువకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రమేష్‌గౌడ్, అశోక్, పరంజ్యోతి, కంచరవి, బందారికృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

వనపర్తి రూరల్: మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కె.సుచరిత పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం వీడ్కోలు సమావేశంలో హెచ్‌ఎం పి.చంద్రశేఖర్ ఆమెను ఘనంగా సన్మానించి మాట్లాడారు. సమావేశంలో హెచ్‌ఎం గణేష్‌కుమార్, రిటైర్డు హెచ్‌ఎం శంకర్‌గౌడ్ ,ఉపాధ్యాయులు గిరిరాజాచారి, సాయిప్రకాష్, రవి, సంజీవయ్య, శ్రీనివాస్‌లు, ఎండీ షఫీ, రుద్రమాదేవి, సత్యనారాయణ రెడ్డి, జితేందర్, శోభ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు యూరియా కష్టాలు

- తీవ్ర కొరతతో ఆందోళనలో రైతులు
- డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయాలి
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి



గోపాల్‌పేట పీఏసీఎస్ వద్ద లైన్‌లో రైతులు (ఫైల్)

గోపాల్‌పేట: యూరియా కొరత ఉండటంతో అన్నదాత ఆందోళనకు గురవుతున్నారు. గోపాల్‌పేట మండలంలో కొరత ఎక్కువగా కనిపించలేదు. కానీ కొన్నిసార్లు యూరియా స్టాక్ లేనప్పుడు రైతులు ఎక్కువమొత్తంలో ఒక్కసారే వస్తుండటంతో అధికారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. గత వారం రోజుల్లో సోమవారం నుంచి శుక్ర, శనివారం వరకు అధికారులు రైతులకు యూరియా అందించారు. కాగా శనివారం వరకు స్టాక్ అయిపోవడంతో సోమవారం గోపాల్‌పేటలో ఎక్కడా స్టాక్ లేకపోవడంతో రైతులు పీఏసీఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. మంగళవారం స్టాక్ వస్తుందని చెప్పడంతో వెనుదిరిగారు. మంగళవారం రెండు లారీల్లో యూరియా రాగా సాయంత్రం ఎనిమిది గంటలకు అందించారు. వచ్చిన యూరియా ఒక్కరోజుల్లోనే అయిపోతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఇప్పటికే గత ఏడాదికంటే ఇప్పటికే డబుల్ యూరియా తీసుకెళ్లారు. యూరియా తగినంత వేస్తే పంట దిగుబడి బాగా వస్తుందని అధికారులు చెబుతున్నారు.

మండలంలో ఇదీ పరిస్థితి..

మండలంలో యూరియా పంపిణీలో ఎక్కడ ఇబ్బంది అయినా మండల కేంద్రంలో మాత్రం యూరియా కష్టాలు రాలేదు. కానీ గోపాల్‌పేట మండలంలో యూరియా ఎప్పుడూ ఉంటుంది. రైతులకు సరిపడా ఇస్తున్నారని తెలియడంతో సమీప మండలంలోని గోపాల్‌పేటకు చేరుకుని తీసుకెళ్తున్నారు. దీంతో ఇన్నిరోజులు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. మండలంలో గత వానాకాలంలో 12,530ఎకరాల్లో వరిసాగు చేశారు. అప్పుడు 11,022 బ్యాగుల యూరియా తీసుకెళ్లారు. ఈ ఏడాది 13,025 ఎకరాల్లో వరిసాగు చేశారు. కానీ ఇప్పటికే 20,686 బ్యాగులు తీసుకెళ్లారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులు సాంప్రదాయ యూరియా కంటే నానోయూరియా వాడటం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని చెబుతున్నారు.

దీంతో కాలుష్యం పెరగదని, భూమిలో అవశేషాలు ఉండవంటున్నారు. ధర తక్కువని, 30–35 రోజులవరకు లభ్యత ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

తగినంత అందించాలి



రైతులు పంటకాలం అయిపోయాక యూరియా చల్లినా, చల్లకున్నా ఒకటే. పంట సమయం ఉన్నప్పుడే చల్లాలి. మేము ప్రతిరోజూ పీఏసీఎస్ చుట్టూ తిరుగుతున్నాం. కానీ యూరియా కొరత ఉండడంతో బయట అప్పుపెట్టి తీసుకెళ్తున్నాం. కానీ పీఏసీఎస్‌లో తీసుకెళ్లాలి అంటే డబ్బులు కడితేనే యూరియా అందిస్తారు. డబ్బులు ఇచ్చినా యూరియా దొరకడం లేదు. అధికారులు చొరవ తీసుకుని యూరియా సరిపోయినంత ఇవ్వాలి.

– మన్యంనాయక్, మాజీ రైతుబంధు గ్రామ అధ్యక్షుడు

సరైన మోతాదులో వాడాలి

రైతులు యూరియా తగినంత వాడుకోవాలి. గత ఏడాది వానాకాలంలో మండలంలో 12,530 ఎకరాల్లో వరిసాగు చేయగా 11,022బస్తాలు యూరియా పంపిణీ చేశాం. ఈ ఏడాది 13,025 ఎకరాల్లో వరిపంట సాగుచేయగా ఇప్పటికే 20,686 యూరియా బ్యాగులు సరఫరా చేశాం. వేరే మండలాలకు చెందిన రైతులు సైతం ఇక్కడ తీసుకెళ్తుండడంతో కొరత ఏర్పడుతుంది.

–కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారిణి, గోపాల్‌పేట

'కాళేశ్వరం' పై తప్పుడు ప్రచారం మానుకోండి



పెబ్బేరులో బీఆర్‌ఎస్ నాయకుల నిరసన



శ్రీరంగాపురం అంబేద్కర్ చౌరస్తాలో..

వనపర్తి రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు కర్రెస్వామి, సత్యారెడ్డి, దిలీప్‌రెడ్డి, పెద్దింటి వెంకటేష్, జగన్నాథం నాయుడు, సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీరంగాపురం, పెబ్బేరు పలు చౌరస్తాలలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ అసమర్ధ పాలనలో చంద్రబాబు మెప్పుకోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైన కుట్రలు చేసి, మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకు తీసుకెళ్లే కుట్ర జరుగుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక తప్పుల తడకగా ఉన్నప్పటికి దానిని ఆధారం చేసుకుని కాంగ్రెస్, బీజేపీ కలిసి కేసీఆర్‌ను బదనాం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సాయినాథ్, రాజశేఖర్, ఎల్లయ్య, ఎద్దుల కరుణశ్రీ, పార్వతి, ఎల్లారెడ్డి, మజీద్, హరిశంకర్‌నాయుడు, విశ్వరూం, ఈశ్వర్, పృథ్వీరాజు, పర్వతాలు, ఆరీఫ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్య, జలీల్, వెంకటేశ్వర్‌రెడ్డి, అర్జున్‌యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ



కొత్తకోట రూరల్: మండలంలోని శ్రీకృష్ణ ఆలయానికి బుధవారం గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మాజీ చైర్మన్ కురుమూర్తియాదవ్, వెంకటేష్ యాదవ్ రూ.లక్ష ఖరీదు ఉన్న వెండి కిరీటాన్ని అందజేశారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, చిన్న తిమ్మన్నయాదవ్, బాల కొండయ్యయాదవ్, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌ను తరలించొద్దు



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న అమ్మకపుదారులు

కొత్తకోట: కూరగాయల మార్కెట్‌ను యథాస్థానంలో ఉంచాలని అమ్మకందారులు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం అమ్మకందారులు, మహిళలు ధర్నా చేపట్టారు. పోస్టాఫీసు కార్యాలయం ఎదుట ఎన్నో ఏళ్లుగా మహిళలు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజుల కిందట పోస్టాఫీస్ అధికారులు పోలీసులచే కూరగాయల అమ్మకాన్ని నిలిపివేసి వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారన్నారు. మహిళలందరు కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర బైఠాయించి ధర్నా చేపట్టి కమిషనర్ సైదయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ తరపున ఉద్యమించి వారికి అండగా నిలుస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సైదయ్య సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, అడ్వకేట్ నాగవర్ధన్‌రెడ్డి, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఖిల్లాఘనపురం: మండలకేంద్రానికి చెందిన వినీత్ కుమార్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బుధవారం ఎస్సై వెంకటేష్ తిరిగి అప్పగించారు. 2024 డిసెంబర్ 10న వినీత్ గ్రామంలోనే ఫోన్ పోగొట్టుకున్నారన్నారు. వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. పోలీసులు గుర్తించి బుధవారం బాధితుడికి అప్పగించారు.అనంతరం కానిస్టేబుల్ మొబైల్ ట్రేస్ చేసినందుకు పి.లింగంను ఎస్సై అభినందించారు.

రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



అమరచింత: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ అన్నారు. మండలంలోని కొంకన్వానిపల్లె గ్రామంలో బుధవారం అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాఘవచారి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, భగవంత్‌రెడ్డి, గాలెన్న, అంజన్న, బాలకృష్ణ, డీలర్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఉప్పొంగిన భగీరథ జలం



తోమాలపల్లి దగ్గర పైపులైన్ పగిలి ఎగిసిపడుతున్న నీరు

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామశివారులో బుధవారం జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. పెబ్బేరు పట్టణానికి నీటిని అందించే భగీరథపైపులైన్‌కు తగిలి రంధ్రం ఏర్పడి నీరంతా ఎగిసిపడింది. ఈ విషయంపై ఏఈ మహేశ్వరిని వివరణ కోరగా.. టెక్నీషియన్‌లు చేరుకొని పైపులైన్ మరమ్మతు పనులు చేపడుతున్నామని ఆమె తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

ఖిల్లాఘనపురం: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్లరాజు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులను 2వ పీఆర్‌సీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసులు, పల్లపు శ్రీనివాసులు, భద్రయ్య, దాసు, నాగేషు, జమ్ములు, విష్ణు, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సతీష్‌యాదవ్‌కు సన్మానం

వనపర్తి విద్యావిభాగం: సమాజ సేవలో గౌరవ డాక్టరేట్, గిడుగు రామ్మూర్తి అవార్డు పొందిన అఖిలపక్ష అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్‌కు మియాపూర్ ఎస్ఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో సిటిజన్ ఫోరం, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘన పౌర సన్మానం జరిగింది. కార్యక్రమంలో మాజీ జిల్లా రిజిస్టర్ నర్సిరెడ్డి విశ్వనాథం, మారం మహేందర్, శ్రీనివాసరావు, మురళి శర్మ, సుధాకర్, పద్మా విశ్వనాథం, కమ్యూనిటీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

వనపర్తి: జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని డయాబెటిస్, క్షయ తదితర వ్యాధుల బారిన పడి వైద్యం పొందుతున్న రోగుల పూర్తి వైద్య రిపోర్టులు, చికిత్స వివరాలు ఒక డిజిటల్ యాప్‌లో నిక్షిప్తం చేసే ఉద్దేశంతో కలెక్టర్ ప్రత్యేక చొరవతో వనపర్తి హెల్త్‌యాప్‌ను రూపొందించారన్నారు. యాప్‌లో వివిధ అసంక్రమిత వ్యాధుల పరీక్షల్లో నిర్ధారణ అయిన నివేదికలను, తీసుకున్న చికిత్సల వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లో పొందుపరచాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, నోడల్ అధికారి రియా పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు



ఆత్మకూర్‌లోని పీఏసీఎస్‌వద్ద బారులుతీరిన రైతులు

ఆత్మకూర్: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు బుధవారం ఉదయం నుంచి యూరియా కోసం చెప్పులను, పాస్‌పుస్తకాలను వరుసక్రమంలో పెట్టి పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 550 బ్యాగుల యూరియా రావడంతో పోలీసులు కలగజేసుకుని రైతులను వరుసక్రమంలో నిల్చోబెట్టి రాత్రి 7 గంటలవరకు 155 మంది రైతులకు 350 బస్తాల యూరియా పంపిణీ చేయడంతో వెనుదిరిగారు. మిగిలిన 200 మంది రైతులకు టోకెన్లు అందించామని గురువారం యూరియా అందిస్తామని ఏఓ వినయ్‌కుమార్, సీఈఓ నరేష్ తెలిపారు.

హామీలు అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పాన్‌గల్: కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రోజారమణి, పార్టీ ఎ స్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శివరామ్‌యాదవ్ మాట్లాడారు. పాన్‌గల్ నుంచి కదిరెపాడు వరకు డబుల్ రోడ్డు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కుర్మన్న, లక్ష్మయ్య, రామకృష్ణ, తిరుపత య్య, రమేష్‌యాదవ్, నాగరాజు, సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నోటిఫికేషన్ రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన రైతులతో కలిసి ధర్నా చేపట్టి తహసీల్దార్ మురళీగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం సరిపడే యూరియాను సరఫరా చేయాలన్నారు. వెంటనే దిగుమతి సుంకాన్ని యథావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సహదేవుడు, పెద్దమౌలాలి, నరసింహా, బలరాం, కేశవర్ధన్ నాయుడు, మైనొద్దీన్, వెంకటయ్య పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



అయ్యవారిపల్లి సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి రూరల్: నేరాలను నియంత్రణకు కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, తిప్పాయిపల్లి స్వచ్ఛంద సంస్థ , రైతుకమిటీ, మహిళా సంఘాలను భాగస్వామ్యంతో 18 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం దాతలకు ఎస్పీ అభినందలు తెలిపి వారిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ యుగేందర్‌రెడ్డి, మాజీ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీసర్పంచ్ రమాదేవి, నాయకులు చెన్నయ్య, ప్రభాకర్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, పోలీస్‌అధికారి వెంకటేశ్వరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

గణనాథులకు ఘనంగా పూజలు



అమరచింత సుభాష్‌నగర్‌లో..



పాన్‌గల్‌లో కళాజాత ప్రదర్శన

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో బుధవారం వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాల దగ్గర మహిళలు పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వినాయకులను శివారు చెరువులో నిమజ్జనం చేశారు.



ఆత్మకూర్‌లో బారీకేట్ల ఏర్పాటు



వనపర్తి: శ్రీరంగాపురంలో..

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

వనపర్తి: సైబర్‌నేరాలపై ప్రతిఒక్కరు ప్రతినెలా మొదటి బుధవారం సైబర్‌జాగృక్త్ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్ఐ రవిప్రకాష్ అన్నారు. బుధవారం నాగవరం ఎస్సీ బాలికల గు రుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ జలంధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయలక్ష్మి పాల్గొన్నారు.

'ఉల్లాస్'తో నిరక్షరాస్యత దూరం



పాన్‌గల్‌లో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పాన్‌గల్: పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు, ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ లక్ష్యమని ఎంఈఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతి జీపీ నుంచి గుర్తించిన ఉపాధ్యాయుడిని ఐకేపీ వీఓఏలకు 'ఉల్లాస్'పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాతుతూ.. సమాజంలో ప్రతిపౌరుడు కూడా అక్షరాస్యుడై ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ చదువుకునే విధంగా శిక్షణ పొందిన వారు కృషి చేయాలన్నారు. ఉల్లాస్ అంశాలపై ఆర్పీలు ఖాసీం, రామదాసు అవగాహన కల్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం వెంకటేష్‌యాదవ్, కాంప్లెక్స్ జీహెచ్‌ఎం నాగలీల, వీఓఏలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: గ్రామాల్లోని వయోజనులందరికి విద్యావంతులను చేయాలని ఎంఈఓ నర్సింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉల్లాస్‌తో విద్యావంతులను చేయాలనే అంశంపై ఉపాధ్యాయులకు, బుక్‌కీపర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి యుగేంధర్, రామచంద్రయ్య, ఉపాధ్యాయులు మద్దిలేటి, పీఆర్‌పీలు వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మకూర్: దేశంలోని ప్రజలందరు అక్షరాస్యులుగా మారేవిధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ బాలరాజు అన్నారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నతపాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మద్దిలేటి, సీఎంఓ ప్రతాప్‌రెడ్డి, కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, ఆర్‌పీలు నారాయణ, విజయ్, మహిళాసమాఖ్య అధ్యక్షురాలు ప్రశాంతి, సీసీ ఆంజనేయులు, సీఆర్పీ సౌమ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చదువురాని వారిని గుర్తించి నిరక్ష్యరాస్యతను దూరం చేసే అవకాశం లభించిందని సీఎంఓ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్‌తో కలిసి ఉల్లాస్ కార్యకమ్రం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణవేణి, ఏపీఎం జీవరత్నం, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.

అన్నదాతకు యూరియా కష్టాలు

- తీవ్ర కొరతతో ఆందోళనలో రైతులు
- డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయాలి
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి


గోపాల్‌పేట పీఏసీఎస్ వద్ద లైన్‌లో రైతులు (ఫైల్)

గోపాల్‌పేట: యూరియా కొరత ఉండటంతో అన్నదాత ఆందోళనకు గురవుతున్నారు. గోపాల్‌పేట మండలంలో కొరత ఎక్కువగా కనిపించలేదు. కానీ కొన్నిసార్లు యూరియా స్టాక్ లేనప్పుడు రైతులు ఎక్కువమొత్తంలో ఒక్కసారే వస్తుండటంతో అధికారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. గత వారం రోజుల్లో సోమవారం నుంచి శుక్ర, శనివారం వరకు అధికారులు రైతులకు యూరియా అందించారు. కాగా శనివారం వరకు స్టాక్ అయిపోవడంతో సోమవారం గోపాల్‌పేటలో ఎక్కడా స్టాక్ లేకపోవడంతో రైతులు పీఏసీఎస్ ఎదుట ఆందోళనకు దిగారు. మంగళవారం స్టాక్ వస్తుందని చెప్పడంతో వెనుదిరిగారు. మంగళవారం రెండు లారీల్లో యూరియా రాగా సాయంత్రం ఎనిమిది గంటలకు అందించారు. వచ్చిన యూరియా ఒక్కరోజుల్లోనే అయిపోతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఇప్పటికే గత ఏడాదికంటే ఇప్పటికే డబుల్ యూరియా తీసుకెళ్లారు. యూరియా తగినంత వేస్తే పంట దిగుబడి బాగా వస్తుందని అధికారులు చెబుతున్నారు.

మండలంలో ఇదీ పరిస్థితి..

మండలంలో యూరియా పంపిణీలో ఎక్కడ ఇబ్బంది అయినా మండల కేంద్రంలో మాత్రం యూరియా కష్టాలు రాలేదు. కానీ గోపాల్‌పేట మండలంలో యూరియా ఎప్పుడూ ఉంటుంది. రైతులకు సరిపడా ఇస్తున్నారని తెలియడంతో సమీప మండలంలోని గోపాల్‌పేటకు చేరుకుని తీసుకెళ్తున్నారు. దీంతో ఇన్నిరోజులు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. మండలంలో గత వానాకాలంలో 12,530ఎకరాల్లో వరిసాగు చేశారు. అప్పుడు 11,022 బ్యాగుల యూరియా తీసుకెళ్లారు. ఈ ఏడాది 13,025 ఎకరాల్లో వరిసాగు చేశారు. కానీ ఇప్పటికే 20,686 బ్యాగులు తీసుకెళ్లారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులు సాంప్రదాయ యూరియా కంటే నానోయూరియా వాడటం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని చెబుతున్నారు.
దీంతో కాలుష్యం పెరగదని, భూమిలో అవశేశాలు ఉండవంటున్నారు. ధర తక్కువని, 30–35 రోజులవరకు లభ్యత ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

తగినంత అందించాలి



రైతులు పంటకాలం అయిపోయాక యూరియా చల్లినా, చల్లకున్నా ఒకటే. పంట సమయం ఉన్నప్పుడే చల్లాలి. మేము ప్రతిరోజూ పీఏసీఎస్ చుట్టూ తిరుగుతున్నాం. కానీ యూరియా కొరత ఉండడంతో బయట అప్పుపెట్టి తీసుకెళ్తున్నాం. కానీ పీఏసీఎస్‌లో తీసుకెళ్లాలి అంటే డబ్బులు కడితేనే యూరియా అందిస్తారు. డబ్బులు ఇచ్చినా యూరియా దొరకడం లేదు. అధికారులు చొరవ తీసుకుని యూరియా సరిపోయినంత ఇవ్వాలి.

– మన్యంనాయక్, మాజీ రైతుబంధు గ్రామ అధ్యక్షుడు

సరైన మోతాదులో వాడాలి

రైతులు యూరియా తగినంత వాడుకోవాలి. గత ఏడాది వా నాకాలంలో మండలంలో 12,530 ఎకరాల్లో వరిసాగు చేయగా 11,022బస్తాలు యూరియా పంపిణీ చేశాం. ఈ ఏడాది 13,025 ఎకరాల్లో వరిపంట సాగుచేయగా ఇప్పటికే 20,686 యూరియా బ్యాగులు సరఫరా చేశాం. వేరే మండలాలకు చెందిన రైతులు సైతం ఇక్కడ తీసుకెళ్తుండడంతో కొరత ఏర్పడుతుంది.

–కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారిణి, గోపాల్‌పేట

క్లుప్తంగా

శాగాపూర్‌కు బస్సు పునరుద్ధరణపై హర్షం



పాన్‌గల్: మండలంలోని శాగాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించడంపై బుధవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చిన ఆర్టీసీ బస్సుకు గ్రామస్తులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ బాలరాజు యాదవ్ మాట్లాడుతూ.. బస్సును పునరుద్ధరించినందుకు జూపల్లి కృష్ణారావు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, డిపో అధికారులకు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద బాలరాజు, కొమ్ము నాగేంద్రం పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణస్వామి జయంతి



కొత్తకోట: హైదరాబాద్ నగర తొలిమేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలను బుధవారం కొత్తకోట చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములుయాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 1956లో హైదరబాద్‌నగర్ తొలి మేయర్‌గా ఎన్నికై పాలన అందించారన్నారు. కార్యక్రమంలో గంగాధర్, నరసింహా, సురేష్, రామకృష్ణ, రాములు, వెంకటన్నగౌడ్, చాపల భాస్కర్, చంద్రాయుడు, కృష్ణయ్యగౌడ్, వికాస్, రాములు, శివ పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

ఖిల్లాఘనపురం: పీహెచ్‌సీలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో టీబీ, హెచ్‌ఐవీ, బీపీ, షుగర్ వారికి పరీక్షలు చేస్తామన్నారు.

ఆప్తమిత్రుడికి చేయూత



ఖిల్లాఘనపురం: మండలకేంద్రానికి చెందిన క్యామ భానుప్రకాష్ మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ ఆదర్శ యూత్ సభ్యులు వెంటనే స్పందించారు. మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు.

ఉపాధి పనులపై పర్యవేక్షణ ఉండాలి



వీపనగండ్ల: ఉపాధి పనులపై పర్యవేక్షణ జరిపినప్పుడే తప్పులు దొర్లకుండా ఉంటాయని డీఆర్‌డీఓ ఉమాదేవి అన్నారు. బుధవారం 15వ సామాజిక తనిఖీ నివేదికలపై ప్రజావేదికలో చేపట్టిన పనులపై తనిఖీ చేశారు. మండలంలో 2024–25లో 572 పనులతోపాటు 70 పంచాయతీరాజ్ పనులు చేపట్టి రూ. 4,64,95,00 ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, అంబుడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రికి ఆహ్వానం

వనపర్తి విద్యావిభాగం: ఈనెల 5న మిలాద్‌ఉన్ నబీ సందర్భంగా బుధవారం మాజీమంత్రి నిరంజన్‌రెడ్డిని ముస్లిం మతపెద్దలు, యువకులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో రమేష్‌గౌడ్, అశోక్, పరంజ్యోతి, కంచరవి, బండారికృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

వనపర్తి రూరల్: మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న కె.సుచరిత పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం వీడ్కోలు సమావేశంలో హెచ్‌ఎం పి.చంద్రశేఖర్ ఆమెను ఘనంగా సన్మానించి మాట్లాడారు. సమావేశంలో హెచ్‌ఎం గణేష్‌కుమార్, రిటైర్డు హెచ్‌ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు గిరిరాజచారి, సాయిప్రకాష్, రవి, సంజీవయ్య, శ్రీనివాస్‌లు, ఎండీ షఫి, రుద్రమాదేవి, సత్యనారాయణ రెడ్డి, జితేందర్, శోభ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

'కాళేశ్వరం' పై తప్పుడు ప్రచారం మానుకోండి


పెబ్బేరులో బీఆర్‌ఎస్ నాయకుల నిరసన


శ్రీరంగాపురం అంబేద్కర్ చౌరస్తాలో..

వనపర్తి రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు కర్రెస్వామి, సత్యారెడ్డి, దిలీప్‌రెడ్డి, పెద్దింటి వెంకటేష్, జగన్నాథం నాయుడు, సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం శ్రీరంగాపురం, పెబ్బేరు పలు చౌరస్తాలలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలసి నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ అసమర్థ పాలనలో చంద్రబాబు మెప్పుకోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైన కుట్రలు చేసి, మొత్తం గోదావరి జాలాలను ఆంధ్రకు తీసుకెళ్లే కుట్ర జరుగుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక తప్పుల తడకగా ఉన్నప్పటికి దానిని ఆధారం చేసుకుని కాంగ్రెస్, బీజేపీ కలిసి కేసీఆర్‌ను బదనాం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సాయినాథ్, రాజశేఖర్, ఎల్లయ్య, ఎద్దుల కరుణశ్రీ, పార్వతి, ఎల్లారెడ్డి, మజీద్, హరిశంకర్‌నాయుడు, విశ్వరూం, ఈశ్వర్, పృథ్వీరాజు, పర్వతా లు, ఆరీఫ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్య, జలీల్, వెంకటేశ్వర్‌రెడ్డి, అర్జున్‌యాదవ్, రమేష్ పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ



కొత్తకోట రూరల్: మండలంలోని శ్రీకృష్ణ ఆలయానికి బుధవారం గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మాజీ చైర్మన్ కురుమూర్తియాదవ్, వెంకటేష్ యాదవ్ రూ.లక్ష ఖరీదు ఉన్న వెండి కిరీటాన్ని అందజేశారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, చిన్న తిమ్మన్నయాదవ్, బాలకొండయ్యయాదవ్, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఖిల్లాఘనపురం: మండలకేంద్రానికి చెందిన వినీత్ కుమార్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బుధవారం ఎస్సై వెంకటేష్ తిరిగి అప్పగించారు. 2024 డిసెంబర్ 10న వినీత్ గ్రామంలోనే ఫోన్ పోగొట్టుకున్నారన్నారు. వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. పోలీసులు గుర్తించి బుధవారం బాధితుడికి అప్పగించారు.అనంతరం కానిస్టేబుల్ మొబైల్ ట్రేస్ చేసినందుకు పి.లింగంను ఎస్సై అభినందించారు.

రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



అమరచింత: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి అయాబ్‌ఖాన్ అన్నారు. మండలంలోని కొంకన్వానిపల్లె గ్రామంలో బుధవారం అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాఘవచారి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, భగవంత్‌రెడ్డి, గాలెన్న, అంజన్న, బాలకృష్ణ, డీలర్ వెంకటేష్ పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌ను తరలించొద్దు


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న అమ్మకపుదారులు

కొత్తకోట: కూరగాయల మార్కెట్‌ను యథాస్థానంలో ఉంచాలని అమ్మకందారులు ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం అమ్మకందారులు, మహిళలు ధర్నా చేపట్టారు. పోస్టాఫీసు కార్యాలయం ఎదుట ఎన్నో ఏళ్లుగా మహిళలు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజుల కిందట పోస్టాఫీస్ అధికారులు పోలీసులచే కూరగాయల అమ్మకాన్ని నిలిపివేసి వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారన్నారు. మహిళలందరు కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర బైఠాయించి ధర్నా చేపట్టి కమిషనర్ సైదయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం బీఆర్‌ఎస్ తరఫున ఉద్యమించి వారికి అండగా నిలుస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సైదయ్య సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, అడ్వకేట్ నాగవర్ధన్‌రెడ్డి, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పొంగిన భగీరథ జలం


తోమాలపల్లి దగ్గర పైపులైన్ పగిలి ఎగిసిపడుతున్న నీరు

వనపర్తి రూరల్: పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి గ్రామశివారులో బుధవారం జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. పెబ్బేరు పట్టణానికి నీటిని అందించే భగీరథపైపులైన్‌కు తగిలి రంధ్రం ఏర్పడి నీరంతా ఎగిసిపడింది. ఈ విషయంపై ఏఈ మహేశ్వరిని వివరణ కోరగా.. టెక్నీషియన్‌లు చేరుకొని పైపులైన్ మరమ్మతు పనులు చేపడుతున్నామని ఆమె తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

ఖిల్లాఘనపురం: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్లరాజు అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికులను 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాసులు, పల్లపు శ్రీనివాసులు, భద్రయ్య, దాసు, నాగేష్, జమ్ములు, విష్ణు, పుష్ప, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సతీష్‌యాదవ్‌కు సన్మానం

వనపర్తి విద్యావిభాగం: సమాజ సేవలో గౌరవ డాక్టరేట్, గిడుగు రామ్మూర్తి అవార్డు పొందిన అఖిలపక్ష అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్‌కు మియాపూర్ ఎస్ఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో సిటిజన్ ఫోరం, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘన పౌర సన్మానం జరిగింది. కార్యక్రమంలో మాజీ జిల్లా రిజిస్టర్ నర్సిరెడ్డి విశ్వనాథం, మారం మహేందర్, శ్రీనివాసరావు, మురళి శర్మ, సుధాకర్, పద్మా విశ్వనాథం, కమ్యూనిటీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

వనపర్తి: జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని డయాబెటిస్, క్షయ తదితర వ్యాధుల బారిన పడి వైద్యం పొందుచున్న రోగుల పూర్తి వైద్య రిపోర్టులు, చికిత్స వివరాలు ఒక డిజిటల్ యాప్‌లో నిక్షిప్తం చేసే ఉద్దేశంతో కలెక్టర్ ప్రత్యేక చొరవతో వనపర్తి హెల్త్‌యాప్‌ను రూపొందించారన్నారు. యాప్‌లో వివిధ అసంక్రమిత వ్యాధుల పరీక్షల్లో నిర్ధారణ అయిన నివేదికలను, తీసుకున్న చికిత్సల వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లో పొందుపరచాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, నోడల్ అధికారి రియా పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు


ఆత్మకూర్‌లోని పీఏసీఎస్‌వద్ద బారులుతీరిన రైతులు

ఆత్మకూర్: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు బుధవారం ఉదయం నుంచి యూరియా కోసం చెప్పులను, పాస్‌పుస్తకాలను వరుసక్రమంలో పెట్టి పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 550 బ్యాగుల యూరియా రావడంతో పోలీసులు కలగజేసుకుని రైతులను వరుసక్రమంలో నిల్చోబెట్టి రాత్రి 7 గంటలవరకు 155 మంది రైతులకు 350 బస్తాల యూరియా పంపిణీ చేయడంతో వెనుదిరిగారు. మిగిలిన 200 మంది రైతులకు టోకెన్లు అందించామని గురువారం యూరియా అందిస్తామని ఏఓ వినయ్‌కుమార్, సీఈఓ నరేష్ తెలిపారు.

హామీలు అమలు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

పాన్‌గల్: కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రోజారమణి, పార్టీ ఎ స్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శివరామ్‌యాదవ్ మాట్లాడారు. పాన్‌గల్ నుంచి కదిరెపాడు వరకు డబుల్ రోడ్డు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కుర్మన్న, లక్ష్మయ్య, రామకృష్ణ, తిరుపత య్య, రమేష్‌యాదవ్, నాగరాజు, సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దిగుమతి సుంకం తగ్గించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం పెబ్బేరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయన రైతులతో కలిసి ధర్నా చేపట్టి తహసీల్దార్ మురళీగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం సరిపడే యూరియాను సరఫరా చేయాలన్నారు. వెంటనే దిగుమతి సుంకాన్ని యథావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సహదేవుడు, పెద్దమౌలాలి, నరసింహా, బలరాం, కేశవర్దన్ నాయుడు, మైనొద్దీన్, వెంకటయ్య పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం


అయ్యవారిపల్లి సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి రూరల్: నేరాలను నియంత్రణకు కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి, తిప్పాయిపల్లి స్వచ్ఛంద సంస్థ , రైతుకమిటీ, మహిళా సంఘాలను భాగస్వామ్యంతో 18 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం దాతలకు ఎస్పీ అభినందలు తెలిపి వారిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ యుగేంధర్‌రెడ్డి, మాజీ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీసర్పంచ్ రమాదేవి, నాయకులు చెన్నయ్య, ప్రభాకర్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, పోలీస్‌అధికారి వెంకటేశ్వరెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

గణనాథులకు ఘనంగా పూజలు


అమరచింత సుభాష్‌నగర్‌లో..


పాన్‌గల్‌లో కళాజాత ప్రదర్శన

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో బుధవారం వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండపాల దగ్గర మహిళలు పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వినాయకులను శివారు చెరువులో నిమజ్జనం చేశారు.


ఆత్మకూర్‌లో బ్యారీకేట్లను ఏర్పాటు


వనపర్తి: శ్రీరంగాపురంలో..

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

వనపర్తి: సైబర్‌నేరాలపై ప్రతిఒక్కరు ప్రతినెలా మొదటి బుధవారం సైబర్‌జాగృక్ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్ఐ రవిప్రకాష్ అన్నారు. బుధవారం నాగవరం ఎస్సీ బాలికల గు రుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ జలంధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయలక్ష్మి పాల్గొన్నారు.

'ఉల్లాస్'తో నిరక్షరాస్యత దూరం



పాన్‌గల్‌లో ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

పాన్‌గల్: పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు, ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ లక్ష్యమని ఎంఈఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతి జీపీ నుంచి గుర్తించిన ఉపాధ్యాయుడిని ఐకేపీ వీఓఏలకు 'ఉల్లాస్'పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాతుతూ.. సమాజంలో ప్రతిపౌరుడు కూడా అక్షరాస్యుడై ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ చదువుకునే విధంగా శిక్షణ పొందిన వారు కృషి చేయాలన్నారు. ఉల్లాస్ అంశాలపై ఆర్పీలు ఖాసీం, రామదాసు అవగాహన కల్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం వెంకటేష్‌యాదవ్, కాంప్లెక్స్ జీహెచ్‌ఎం నాగలీల, వీఓఏలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: గ్రామాల్లోని వయోజనులందరికి విద్యావంతులను చేయాలని ఎంఈఓ నర్సింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉల్లాస్‌తో విద్యావంతులను చేయాలనే అంశంపై ఉపాధ్యాయులకు, బుక్‌కీపర్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి యుగేంధర్, రామచంద్రయ్య, ఉపాధ్యాయులు మద్దిలేటి, పీఆర్‌పీలు వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

ఆత్మకూర్: దేశంలోని ప్రజలందరు అక్షరాస్యులుగా మారేవిధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ బాలరాజు అన్నారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నతపాఠశాలలో ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మద్దిలేటి, సీఎంఓ ప్రతాప్‌రెడ్డి, కోఆర్డీనేటర్ రవీందర్‌రెడ్డి, ఆర్‌పీలు నారాయణ, విజయ్, మహిళాసమాఖ్య అధ్యక్షురాలు ప్రశాంతి, సీసీ ఆంజనేయులు, సీఆర్పీ సౌమ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో చదువురాని వారిని గుర్తించి నిరక్ష్యరాస్యతను దూరం చేసే అవకాశం లభించిందని సీఎంఓ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఎంఈఓ భాస్కర్‌సింగ్‌తో కలిసి ఉల్లాస్ కార్యకమ్రం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణవేణి, ఏపీఎం జీవరత్నం, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.